
# అమ్మ

- మహాభాష్యం నరసింహారావు

నన్ను అర్జెంటుగా వెంటనే బయలుదేరి రమ్మనమని మా డాక్టరు తమ్ముడు ఫోను చేశాడు. విషయమేమిటని తరచి అడిగితే అమ్మ కండిషన్ క్రిటికల్‌గా వుందని, వదిన పిల్లల్ని కూడా వెంట తీసుకొని బయలుదేరి రమ్మనమని చెప్పాడు. నేను ఆఫీసు నుండి ఇంటికి వచ్చి గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో వెంటనే హైద్రాబాదు బయలుదేరాను. నా మనసంతా అమ్మ జ్ఞాపకాలతో నిండిపోయింది.

* * *

నేను సెవెంతు క్లాసు చదువుకొనే రోజులలో నాకు లెఖ్ఖలు, ఇంగ్లీషు పేపర్లలో బాగా మార్కులు తక్కువ వచ్చాయని కోపంతో ఆ రోజు మా నాన్నగారు నన్ను బాగా చిదగ బాదేరు. గదిలో ఒక మూల వెక్కి వెక్కి ఏడుస్తూ కూర్చున్న నన్ను చూసి మా అమ్మగారు ఒడిలో చేర్చుకొని తల నిమురుతూ ఓదార్చారు. మా నాన్నగారంటే మా అమ్మగారికి భయమే! అందుకే మా అమ్మగారు ఆయన బయటకు వెళ్ళిన తరువాత నా దగ్గరకు వచ్చి నన్ను సముదాయించి, తెలియని సబ్జెక్టులు మా బాబాయిల నడిగి తెలుసుకోమని బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోమని ప్రేమతో సలహా ఇచ్చారు.




నేను వెక్కి వెక్కి ఏడుస్తూ, 'నాన్నగారికి నేనంటే ఇష్టం లేదు. అన్నింటికీ నన్ను ఇలాగే కొడుతూ వుంటారు. నేను అమ్మమ్మ గారింటికి వెళ్ళిపోతానని చెప్పి ఏడ్చాను.

మా అమ్మగారు నాకంటి నీరు తుడిచి, నుదిటిపై ముద్దాడి, 'మీ నాన్నగారికి అందరి కన్నా నువ్వంటేనే ఎక్కువ ఇష్టం, నువ్వు బాగా చదువుకోవాలని, మంచి పేరు తెచ్చుకొని, పెద్ద ఉద్యోగం చేయాలని ఆయన కోరిక. మంచి మార్కులు తెచ్చుకొని బాగా చదివితే నువ్వు గొప్ప ఇంజనీరువో, డాక్టరువో, కలక్టరువో అవుతావని నాన్నగారు ఆశ పడ్తున్నారు. మరేమీ ఆలోచనలు పెట్టు కోకుండా బుద్ధిగా చదువుకో. ఈ పదిపైసలు తీసు కొని చాక్లెట్ కొనుక్కో'మని చెప్పి బుజ్జగించి బయ టకు పంపించింది.



అమ్మ చూపే ఆదరణ, అభిమానము, అనురాగము, ప్రేమతో పెరిగి చదువుకొని ఈనాడు ప్రయోజకుడనయ్యాను.

* * *

అవి కాలేజీలో చదువుకొనే రోజులు. సెలవులకు ఎప్పుడింటికి వచ్చినా, ఒంట్లో ఓపిక లేక పోయినా అమ్మ ఎన్నో రకాల పిండి వంటలు, నాకిష్టమైన కూరలు చేసి కొసరి కొసరి తినిపించేది. ఆ రోజులలో గ్యాస్ పొయ్యి, కిరోసిన్ స్టౌలు వుండేవి కావు. అయినా కట్టెల పొయ్యి మీదే ఎన్నో రకాలు చేసి పెట్టేది. తల్లి ప్రేమకి నిర్వచనం ఎవ్వరూ చెప్పలేరు.

ఆ రోజులలో నాలో ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్సు ఎక్కువగా వుండేది. నేను నల్లగా వుంటానని అందంగా వుండనని ఫీలింగ్ నాలో ఎక్కువగా వుండేది. నేను దురదృష్టవంతుణ్ణని నాలో నేను పదే పదే అనుకొంటూ వుండేవాణ్ణి. చదువులో ఆటల్లో ప్రజ్ఞ అసలు లేదు. నా తమ్ముళ్ళు చెల్లి నాకంటే బాగా చదివి మార్కులు తెచ్చుకొనే వారు. తెల్లగా అందంగా వుండి బాగుండేవారు.

ఒకసారి వేసవి సెలవులలో మా ఊరు వెళ్ళేను. ఏదో మాటల సందర్భంలో, 'భగవంతుడు ఎందుకో నాకు అన్నీ తక్కువే చేశాడు. తెలివి తేటలు పెద్దగా ఇవ్వకపోయినా అందంగానైనా పుట్టించలేదు. ఇంట్లో ఎవరికీ లేని నలుపు రంగు నాకు వచ్చింది' అని బాధపడ్తూ మా అమ్మగారితో అన్నాను.

మా అమ్మగారు నా మాటలు విని ఒక్కసారి నివ్వెరపోయి, 'అదేం అలా అంటున్నావు. నల్లగా వున్నా అందరికన్నా నువ్వే బాగుంటావు. మన పక్కింటి పిన్నిగారు కూడా మాటల్లో మీ పిల్లలందరిలో పెద్దబ్బాయే నల్లగా వున్నా అందంగా వుంటాడని ముఖంలో మంచి కళ వుందని,

బాగుంటావని అన్నారు తెలుసా?' అన్నారు నా ముఖంలోకి నవ్వుతూ నా వైపు చూశారు.

ఆ మాటలు విన్న నాకు వేయి ఏనుగుల బలం వచ్చింది. ఉబ్బి తబ్బిబ్బయ్యాను.

'అమ్మా! నీ మాటలు నిజమేనా!' అని అడిగాను.

మా అమ్మగారు నవ్వి. 'నిజమేరా! నీతో అబద్ధం ఆడవలసిన అవుసరం నాకేముంది' అన్నారు.

నా మనసు ఆనందంతో ఉప్పొంగిపోయింది.

తరువాత మరొక సారి సెలవులలో మా పెద్ద మామయ్య గారింటికి వెళ్ళాను. మా మామయ్య కూతురు రమణి కూడా నా ముఖం చూసి, 'నల్లగా వున్నా నీ ముఖంలో మంచి కళ వుంది. బావా! మీ ఇంట్లో అందరికన్నా నువ్వే బాగుంటావు' అంది నాకు అన్నం వడ్డిస్తూ.

ఆ మాటలతో నా ముఖంలో వెయ్యి ట్యూబులైట్ల కాంతి వెలిగింది. అప్పటి నుండి నేనూ అందగాణ్ణే అని తల పోస్తూ ధైర్యంగా అప్పుడప్పుడు అమ్మాయిలతో మాట్లాడుతూ వుండేవాణ్ణి.

❊ ❊ ❊

ఇంకొకసారి వేసవి శలవులకు మా ఊరు వెళ్ళాను. మాటల సందర్భంలో మా అమ్మగారు, పక్కింటి పిన్నిగారి కూతురుకి మూడు నెలల క్రిందటే పెళ్ళి అయినట్లు వాళ్ళల్లుడు జీపు యాక్సిడెంటులో మరణించినట్లు చెప్పారు. నాకు చాలా జాలి కలిగింది. ఎంతో బాధపడ్డాను. తరువాత నేను ఆ అమ్మాయిని చూశాను. ఆ అమ్మాయికి పద్దెనిమిది ఏళ్ళు వుంటాయి. కుందనపు బొమ్మలా చూడడానికి చక్కగా వుంది. ఆ అమ్మాయి ఇంటర్మీడియట్ చదువుతూ వుంటే, మంచి సంబంధం వచ్చిందని అబ్బాయి ఇంజనీరని పెళ్ళి చేశారట. కానీ ఆమె కాళ్ళ పసుపు పారాణి ఆరక ముందే అతను కన్ను మూశాడు.

నా చిన్న తనం నుండి నాది ఎంతో జాలి మనసు. సినిమాలలో ఏ మాత్రం దుఃఖం వచ్చే సీను కనిపించినా, ఎవరైనా కష్టాలతో బాధపడ్తున్నా ముందు నేను వెక్కి వెక్కి ఏడ్చేవాణ్ణి. ఎందుకో ఆ యంగ్ విడో మీద నాకు అత్యంత జాలి కలిగింది. బాగా ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చాను. ఆ విషయమే మెల్లగా మా అమ్మగారికి తెలియజేశాను. 'నాకు ఎవరైనా కష్టాలలో వున్న అమ్మాయిని ఆదర్శ వివాహము చేసుకోవాలని వుంది. మన పక్కింటి వాళ్ళమ్మాయి సుధని మళ్ళీ నేను పెళ్ళి చేసుకొని వితంతువుగా మోడు వారిన ఆమె జీవితానికి వసంతాన్ని చేకూర్చాలని వుందని, ఆమె తల్లిదండ్రుల వ్యధ పోగొట్టి ఆమె జీవితానికి వెలుగు చూపించాలనుకొంటున్నానని' చెప్పాను.

మా అమ్మగారు ఆశ్చర్యంతో నన్ను జూచి అవాక్కయయ్యారు. కొంతసేపటికి తేరుకొని, 'నీకు అంత ఆదర్శ వివాహమే చేసుకోవాలనుకొంటే, కష్టాలలో మ్రగ్గుతున్న మన వేణు మామయ్య కూతురినే పెళ్ళి చేసుకోవచ్చు కదా!' అని అనడంతో ఒక్కసారి నివ్వెరపోయాను.

నా మాటలకు నాకే సిగ్గు వేసింది. ఇంకా అప్పటికి నా చదువు పూర్తి కాలేదు. ఉద్యోగం సద్యోగం లేదు. ఇంటికి పెద్ద కొడుకుగా నాకు చాలా భాధ్యతలున్నాయి. అన్నీ మరచి అమ్మతో పెళ్ళి ప్రస్తావన తెచ్చాను. అని అనుకొంటూ ఆలోచనలో పడ్డాను.

'పిచ్చి పిచ్చి ఆలోచనలకి ముందు స్వస్తి చెప్పి బుద్ధిగా చదివి, చదువుతున్న చదువేదో పూర్తి చేయి. ఆ తరువాత పెళ్ళి గురించి ఆలోచిద్దువుగాని' అంటూ సుతిమెత్తగా మా అమ్మగారు నన్ను మందలించారు.

సిగ్గుతో కుంచించుకుపోయి అక్కడ నుండి బయటకు వెళ్ళిపోయాను. మరల అమ్మతో పెళ్ళి ప్రస్తావన తేలేదు.

తరువాత అతి కష్టం మీద పోలిటెక్నిక్ చదువు పూర్తి చేసి కాలేజీ చదువు నుండి బయటపడ్డాను. అదృష్టం రావడం వలన చదువు పూర్తి కాగానే విశాఖపట్నం పోర్టులో నాకు ఉద్యోగం వచ్చింది. వెంటనే ఉద్యోగంలో చేరాను. నాన్నగారి ప్రోద్బలంతో ఏ.ఎం.ఐ.ఇ. పరీక్షకి కట్టి తరువాత అది కూడా ప్యాసయ్యాను.


అమ్మ సలహాతో వేడి నీళ్ళకు చన్నీళ్ళు తోడుగా నాన్నగారికి అన్ని విధాలా అండగా నిలచి తమ్ముళ్ళ చదువులకు ఇతోధికంగా సాయం చేశాను.

❊ ❊ ❊

మా అమ్మగారు బడిలో చదివిన చదువు తక్కువే కాని ఆమెకు అమోఘమైన తెలివి తేటలు, సమయస్ఫూర్తి వుండేది. మంచి మంచి సామెతలు అప్పుడప్పుడు చెబుతూ మమ్మల్ని ఆశ్చర్య చకితులు చేసేది. మొదటి నుంచి నాకు అమ్మే గురువు, దైవం. అమ్మతో చెప్పకుండా ఏ పని చేసేవాణ్ణి కాదు. మొదటి నుంచి నాన్నగారంటే భయం వుండడం వలన అన్ని విషయాలు అమ్మకే చెప్పేవాణ్ణి. మా అమ్మ కూడా చక్కని సలహాలిస్తూ, నేను ఉన్నతుణ్ణి కావడానికి పెద్దల దగ్గర మెప్పు పొందడానికి వినయవిధేయతలు నేర్పారు. బాల్యములోనే ఆధ్యాత్మిక చింతన అలవాటు చేసి క్రమశిక్షణతో మంచి అలవాట్లు నేర్పించారు.

ఒకసారి మా చెల్లి మా అమ్మను ఎదిరించి మాట్లాడిందని, నాకు కోపము వచ్చి ఆమెను గట్టిగా మందలించి తిట్టాను. మా చెల్లి నన్ను అనరాని మాటలు అని తనని కొట్టడానికి తిట్టడానికి నాకు హక్కు లేదంది. ఆ రోజు నేనెంతో బాధపడి ఏడ్చాను. మా చెల్లి అందరికన్నా చిన్నది. ఎంతో గారాబంగా పెరిగింది. నాకు మా చెల్లంటే ఎంతో ప్రేమ. ముద్దు. ఆమెను చిన్నతనంలో ఎక్కువ మోసి ఎత్తుకొని ఆడించింది నేనే! తరువాత ఉద్యోగంలో చేరాక కూడా చెల్లి కోసం ఆమె అడిగిన వస్తువులన్నీ తెచ్చి ఇచ్చేవాణ్ణి. మా అమ్మగారు, నాన్నగారు కూడా అంతగారాబం చేయవద్దని నన్ను అంటూ వుండేవారు. అంత ప్రేమగా మురిపెముగా చూసుకొన్న నా చెల్లి నన్ను అన్ని మాటలనేసరికి నా మనసు గాయమయింది. ఎంతో అవమానముతో కృంగిపోయేను. మా చెల్లితో మాట్లాడ్డం మానివేసేను. ఇంట్లో మిగతా వారితో కూడా ముభావంగా వుండడం మొదలెట్టేను. మా అమ్మగారు నా ప్రవర్తన కనిపెట్టి, ఒక రోజు రాత్రి నేను ఒంటరిగా వుండడం చూసి, ఆమె నా దగ్గరికి వచ్చి, నా చేతులు పట్టుకొని, 'ఇంటికి పెద్దవాడివి, అందరకు చెప్పవలసిన వాడవు నువ్వు. ఇలా కోపగించుకోవడం తగదు. తమ్ముళ్ళు తప్పు చేసినా, చెల్లి తప్పు చేసినా దయతో నువ్వు వారిని క్షమించాలి. వారిపై కోపగించుకొని పంతాలు, పట్టింపులు నీ బోటివాడికి తగవు. చెల్లి అన్న మాటలకు నువ్వు బాధపడి దానిపై కోపగించుకొని మాట్లాడడం మానివేశావు. నీ ప్రవర్తన నాకు బాధ కలిగిస్తోంది. నువ్వు దానితో మాట్లాడి పూర్వము వలె

## గర్విస్తున్నా!



"నేను నా కొడుకుని చూసి గర్వపడుతున్నాను. నటుడిగా ఏ రోజూ ఇంత టెన్షను పడలేదు. ఆ అవసరం కూడా రాలేదు. నేను సాదా సీదా నటుడ్ని. కాని నా కొడుకు మాత్రం నెంబర్ వన్ అనిపించుకున్నాడు. ఇప్పటికే ఒక షోకి ఆరేడు కోట్లు ఆఫర్ చేస్తున్నారు అంటే అంతకు మించిన డిమాండ్ ఏముంటుంది?" అంటూ రాకేష్ రోషన్ కొడుకు గొప్పదనం చూసి తెగ సంబరపడిపోతున్నాడు.(డబ్బెవరికి చేదు?)

ప్రేమగా తోడుంటానని నాకు ముందు మాట ఇవ్వు అంటూ ఆమె నా చేత ఒట్టు వేయించుకొన్నారు.

మా అమ్మ సహనశాలి. దయామయి. అమ్మ ప్రేమ అందరికీ కావాలి. అమ్మ మాట జవదాటని మేము మా చెల్లిని అక్కున చేర్చుకొని తరువాత అమ్మ మాటను అక్షరాలా పాటించాను.

✳ ✳ ✳

నాకు ఇరవై ఏడేళ్ళు నిండేయి. మా అమ్మగారికి నాకు పెళ్ళి చేసి కోడలుని తెచ్చుకోవాలని తాపత్రయం పెరిగింది. మా నాన్నగారికి ఇక రెండేళ్ళు మాత్రమే సర్వీసు వుంది. అప్పటికే ఆడపిల్లలు గల తండ్రులు మా ఇంటి చుట్టూ తిరుగుతూ వాళ్ళమ్మాయిని మా ఇంటి కోడలు చేసుకోమని సంబంధాలు చెప్తున్నారు. మా వేణు మామయ్య కూడా ఆ మధ్య వచ్చి వాళ్ళమ్మాయిని కోడలుగా చేసుకోమని చెప్పి వెళ్ళేడుట. మా అమ్మగారికి మా మామయ్య కూతురు లక్ష్మి అంటే ప్రాణమని ఇష్టమని నాకు తెలుసు. వాళ్ళు ఆర్థికంగా ఇబ్బందులలో వున్నారు. వాళ్ళమ్మాయిని పెళ్ళి చేసుకుంటే అమ్మ సంతోషిస్తుంది. దానికి తోడు వారికి సహాయం చేసినట్లు వుంటుంది. నేనూ ఆదర్శంగా కట్నం లేకుండా పెళ్ళి చేసుకోవాలనుకొన్న నా కోరిక నెరవేరుతుందని అనుకొన్నాను.

ఈ మాటే మా నాన్నగారికి పెళ్ళి ప్రస్తావన వచ్చినపుడు చెప్పాను. ఆయన కొంత సేపు మౌనంగా వూరుకొని, 'అన్నీ ఆలోచించే చెప్తున్నావా' అన్నారు.

నేను కొంతసేపు ఆలోచనలో మునిగి మరల తేరుకొని, 'వాళ్ళమ్మాయిని పెళ్ళి చేసుకొంటే వారికి సహాయం చేసిన వారమవుతామని, ముఖ్యంగా అందరూ మెచ్చుకొంటారని' అన్నాను మెల్లగా నీళ్ళు నములుతూ.

నీ ఉద్దేశ్యం బాగానే వుంది. అంతా మెచ్చుకుంటారు. కొంచెం మన పరిస్థితి కూడా ఆలోచించు. ఇంకా మీ తమ్ముళ్ళు చదువులు పూర్తి కాలేదు. చెల్లెలు పెళ్ళి చేయాలి. ఇప్పటి వరకు మనకంటూ ఒక స్వంత ఇల్లు లేదు. మనం ఒక గూడు ఏర్పరచుకోవాలి. నువ్వనుకొన్నట్లు మీ మామయ్య కూతుర్నే పెళ్ళి చేసుకొంటే, వారి స్థితి గతులు బాగులేనందున వారి కష్టాలు చూడలేక, ఇక్కడ నీ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించలేక మధ్య అడకత్తెరలో పోక చెక్కలా నలిగిపోతావు. బాగా ఆలోచించి ఒక నిర్ణయానికి రా! తొందరలేదు' అని చెప్పి నాన్నగారు అక్కడ నుండి నిష్క్రమించారు.

నేనూ తీవ్రంగా ఆలోచించాను. మా నాన్నగారు చెప్పింది సబబుగానే తోచింది. మా అమ్మగారు నా

*(38వ పేజీ చూడండి)*


బిస్మిల్లా యిర్రహమాన్ నిర్రహీం

(అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో)

GA GHOUSIA ASHRAMAM

మిరియాలు బాబా గౌసియా ఆశ్రమం

రేణిగుంట - 517 520

# మనోభీష్ట సిద్ధి మార్గము



భక్తజనులారా!

చిత్తూరు జిల్లాలోని తిరుపతి ముఖద్వారమైన రేణిగుంటలో 1959లో వెలసినదే గౌసియా ఆశ్రమము. పరమ పవిత్రులైన హజరత్ సుల్తానుల్ అవులియా మహబూబ్ సుబహాని గౌసెలాజం దస్తగీర్(ర.జి) స్వాముల కరుణాకటాక్షాలు ప్రసరించిన పుణ్యప్రదేశమిది. ప్రతి దినము సర్వమత రోగ పీడితులు స్వామి వారి కృపకు పాత్రులవుతున్నారు. నాలుగు దశాబ్దాలుగా (40 సంవత్సరములు) భక్తుల పాలిట వరప్రసాదముగా విలసిల్లుతున్న ఈ ఆశ్రమంలో ఉరుసు ఉత్సవాలు ఘనంగా, జనరంజకంగా జరుగుతున్న విషయం అందరికీ తెలిసిందే. రోగ నివారణ పొందినవారు, మనోభీష్టము సిద్ధించిన వారు దస్తగీర్ స్వామి వారి సన్నిధిలో ప్రతి శుక్రవారం రొట్టెలు పంచుచున్నారు. దస్తగీర్ స్వాముల వారి కరుణా కటాక్షములు పొందగోరువారు ఈ క్రింది విధముగా విరాళములు చెల్లించిన యెడల వారి పేరిట ప్రతి శుక్రవారం జరిగే ప్రత్యేక ఫాతేహా (పార్థన)లో వారి మనోభీష్ట సిద్ధి కొరకు దువా (పార్థన) చేయబడును. దస్తగీర్ స్వామి కరుణ కొరకు నివేదించబడును.

ఈ పుణ్యకార్య ఫలితమును పొందగోరు వారు ఈ క్రింది విధముగా సహకరించ ప్రార్థన

| | | |
|---|---|---|
| మహారాజ పోషకులు | శాశ్వత దాతలు | రూ. 1116/- |
| రాజపోషకులు | 52 వారములు (రొట్టెలు ప్రసాదము) పంచబడును. | రూ. 516/- |
| పోషకులు | 25 వారములు (రొట్టెలు ప్రసాదము) పంచబడును. | రూ. 251/- |
| దాతలు | 11 వారములు ( రొట్టెలు ప్రసాదము) పంచబడును. | రూ. 116/- |
| దాతలు | 5 వారములు (రొట్టెలు ప్రసాదము) పంచబడును. | రూ. 51/- |

ప్రతి శుక్రవారం 8.30 గం. ఫాతేహా కార్యక్రమము తరువాత అందరి శుభము కొరకు మరియు గ్రామము క్షేమము కొరకు కాంక్షిస్తూ, వారికి ఆయురారోగ్యాలను కలుగజేయాలని ప్రార్థన జరుపబడును. తరువాత ప్రసాదము (రొట్టెలు) పంచబడును.

**ముఖ్యగమనిక:**

ప్రసాదము రొట్టెలు తినునపుడు వారి మనోభీష్టము సిద్ధించవలెనను కోరికతో మన స్ఫూర్తిగా దస్తగీర్ స్వామిని ప్రార్థించి ప్రసాదము (రొట్టెలు) తినవలెను.

**ఫలితము తమకే తెలియగలదు**

ఇట్లు
హయాత్ అలీ షా ఖాద్రి
గౌసియా ఆశ్రమం, రేణిగుంట.

మీ విరాళాలు యం.ఒ., డిమాండు డ్రాఫ్ట్ ద్వారా ....

డాక్టర్ బషీర్ హయాత్, సెక్రటరీ, గౌసియా ఆశ్రమం, మిరియాల బాబా స్ట్రీట్,

రేణిగుంట - 517 520. ☎ (08574) 75820.

Advt


మనము గ్రహించారు.

'బాగా ఆలోచించి ఒక నిర్ణయానికి రమ్మనమని, ఇది జీవిత సమస్యని తొందరపడి ఒక నిర్ణయానికి రావద్దని' మా అమ్మగారు హెచ్చరించారు.

✳ ✳ ✳

నాలుగు నెలలు తీవ్రంగా నా పెళ్ళి గురించి ఆలోచించాను. తమ్ముళ్ళ చదువులు, చెల్లెలి పెళ్ళి నా ముందు గోచరమయ్యేయి. నాన్నగారిది గుమాస్తా ఉద్యోగం అవడం వలన రిటైరయ్యాక ఎక్కువ డబ్బులు రావని తెలిసేక, నాన్నగారు చెప్పినట్లు, కొత్త సంబంధం చేసుకోవడమే ప్రస్తుత పరిస్థితులలో మేలనిపించింది. వెంటనే నాన్నగారికి, 'మీ ఇష్టప్రకారమే మీకు నచ్చిన సంబంధం ఏదైనా వుంటే వెంటనే రాయండి. పెళ్ళి చూపులకి వస్తానని' ఉత్తరం రాసి పడేశాను.

తరువాత పెళ్ళి చూపులు చూడడం, నిర్మలతో నా పెళ్ళి జరగడం అన్నీ సినిమాలో సన్నివేశాలులా జరిగిపోయాయి.



**సెట్ ప్రాపర్టీలు కాదు**

ఇటీవల మల్లిఖార్జునరావుని కలిస్తే "అయ్యా! ఏం చెప్పమంటారు మా బ్రతుకులు. ఈ రోజు సినిమాలకు కథా లేదు. కథలో కామెడీ లేదు. కామెడీ కమేడియన్స్‌కి లేదు. వుంటే గింటే అది హీరో హీరోయిన్‌లకే వుంటుంది. ఈ రోజు కమేడియన్ కేవలం సెట్ ప్రాపర్టీగా మిగిలిపోతున్నాడు" అన్నాడు.

(ఎలాగైతేనేం! డబ్బులిస్తున్నారుగా!)

మా అమ్మగారు పెళ్ళయిన కొత్తలో కొన్నాళ్ళు మనసులో బాధపడినా వచ్చిన కోడలు నచ్చడం వలన, అన్ని విధాలా మా అమ్మ గారికి చేదోడు, వాదోడుగా వుండడంతో, ఆమెను మురిపించడంతో ఆమె సంతోషించారు. నేనూ చాలా ఆనందించాను. ఇంటికి పెద్ద కోడలుగా

# అమ్మ

(35వ పేజీ తరువాయి)

వచ్చినందులకు ఆమె నాకు అన్ని విధాలా చేదోడు వాదోడుగా వుండడం వలన నా బాధ్యతలు చక్కగా నిర్వర్తించ కలిగాను. నా జీవితం సఫలమైనట్లు ఫీలయ్యాను. మా అమ్మగారు చాలా ఆనందించారు.

భగవంతుని దయ వలన తమ్ముళ్ళంతా బాగా చదువుకొని వృద్ధిలోకి వచ్చారు. చెల్లెలికి మంచి సంబంధం చేసి అత్తగారింటికి పంపించాము. నాన్నగారు రిటైరయ్యాక అన్ని విధాలా సదుపాయంగా వుంటుందని, వైద్య సహకారం వుంటుందని ఎక్కువగా మా డాక్టరు తమ్ముడు వాళ్ళింట్లోనే వుండేవారు. మా అమ్మగారు మాత్రం అప్పుడప్పుడు అందరిళ్ళకి వచ్చి కొన్నాళ్ళు వుండీ మనమలు, మనమరాళ్ళతో కాలక్షేపం చేసేవారు.

కాల చక్రం గిర్రున తిరుగుతోంది. అమ్మకి అనారోగ్యంగా వుందంటే హైద్రాబాదు వెళ్ళి చూసి వచ్చాను. అమ్మ బాగా నీర్సంగా కనిపించింది. మా డాక్టరు తమ్ముడు దగ్గర వుండి అన్ని రకాల పరీక్షలు జరిపించాడు. చివరకు అమ్మకు లివరు వ్యాధిగా గుర్తించారు. వైజ్ఞానిక రంగంలో ఎంత ప్రగతి సాధించినా ఇంకా కొన్ని రకాల రోగాలకు సరియైన మందులు కనిపెట్టలేదని. అటువంటి రోగాలు వస్తే కొన్ని నెలలు మాత్రమే జీవిస్తారని, ఆ రోగానికి తగిన మందు లేదని,, భగవంతుడే ఆమెను కాపాడాలని డాక్టర్లన్నారు. మా అమ్మగారి ఆరోగ్యం కుదుట పడాలని మేమంతా భగవంతుని ప్రార్థించాము. భగవంతుడు మా మొర ఆలకించి ఆమెకు మరో నాలుగు సంవత్సరాలు ఆయుర్దాయాన్ని ప్రసాదించాడు.

మా డాక్టరు తమ్ముడు, మా అమ్మగారికి వైద్యం చేసే స్పెషలిస్టులు కూడా మా అమ్మగారి పరిస్థితి చూసి ఆశ్చర్యపోయారు.

ఒకొక్కసారి మనకి తెలియని, కనిపించని దివ్యశక్తి ఏదో వెనుక వుండి ఇటువంటి చిత్ర విచిత్రాలు చేస్తూ వుంటుంది. భగవంతుడు మా యందు దయవుంచి చల్లగా చూడ బట్టే మా అమ్మగారు జీవించేరని మా మొర ఆలకించాడని మానమ్మకము.

✳ ✳ ✳

ఎవరైనా ఉన్నతులుగా రాణించడానికి బాల్యములో తల్లి, వయసులో వుండగా తండ్రి, వివాహమయ్యాక భార్య వెనక వుండి కృషి చేస్తారని చెప్తారు. నూటికి నూరు పాళ్ళు ఇది సత్యం తల్లి, బిడ్డకు ఉగ్గుపాలు పడుతున్న దగ్గర నుండి, తప్పటడుగులు వేస్తూ నడక వచ్చేవరకు ఆలనా పాలనా చూస్తూ, మల మూత్రాలు ఎత్తి శుభ్రపరుస్తూ, చిన్న జలుబు చేసినా కంగారు పడి అహర్నిశలు సేవలు చేసి అడుగడుగునా పిల్లల శ్రేయస్సు కాంక్షిస్తూ, వారిని ఉన్నతులను చేయాలనే తపనతో జీవితాన్ని ధారపోసి, కొవ్వొత్తిలా కాంతిని వెదజల్లుతూ తాను కరిగిపోతూ వుంటుంది. కన్న తల్లి. ప్రపంచములో ఎవరి ఋణమైనా తీర్చుకోవచ్చు కాని తల్లి ఋణము తీర్చుకోలేరు. అందుకే తల్లిదండ్రులు ప్రత్యక్ష దైవాలని చెప్తారు.

అమ్మ మాటలో తీయదనం, అలుపెరుగక ఆమె వంట ఇంట్లో పిల్లలకోసం చేసే వంటకాలు, సరిగా తినకపోతే కొసరి కొసరి బ్రతిమాలి కడుపు నిండా తినిపించడం, తనకి ఒంట్లో బాగులేకపోయినా, అనారోగ్యంతో సతమతమవుతున్నా బయటకి చెప్పకుండా పిల్లల అభివృద్ధిని కాంక్షిస్తూ పిల్లలకి సేవ చేయడం ఒక్క మాతృమూర్తికే చెల్లుతుంది. త్యాగ గుణం ఒక్క అమ్మకే వుంటుంది. ప్రీతితో చేయించుకున్న నగలు మా చదువులకోసం ఒకొక్కటీ హారతి కర్పూరంలా హరించినా ఆమె ముఖంలో ఎన్నడూ బాధ కనిపించలేదు. నాకు చిన్న దెబ్బ తగిలిందని తెలిస్తే పరుగెత్తుకొని వచ్చేది అమ్మ. వయసు మళ్ళినా ఇంటికి వెళ్తే పెద్దబ్బాయికి ఇది ఇష్టమని, అది ఇష్టమని చెప్పి, ఓపిక లేకపోయినా లేని ఓపిక తెచ్చుకొని ఇంట్లో మరదళ్ళ సాయంతో వండి వడ్డించి పెట్టేది అమ్మ. శాంతమూర్తి అమ్మ. దయా శాలి అమ్మ. త్యాగమూర్తి అమ్మ అటువంటి అమ్మ మా నుండి దూరమవుతుందంటే భయంగా వుంది.

ఫోనులో సరిగానే విన్నాను. అమ్మకండిషన్ క్రిటికల్‌గా వుందని, వెంటనే బయలుదేరి రమ్మనమని చెప్పాడు. మా అమ్మగారు ఇంకా కొన్నాళ్ళు బ్రతికి వుంటే బాగుండుననిపించింది. భగవంతుని అదే కోరుకున్నాను. మా అమ్మ తప్పక బ్రతికి వుంటుందనే ఆశతోనే గోదావరి ఎక్స్‌ప్రెస్ నుండి దిగి ఆటోలో ఇంటికి వెళ్ళాను.

వీధి గుమ్మంలోనే పరిస్థితి అర్థమైంది. ఇంటి చుట్టూ, ఇంటి ముందు బంధువులతో నిండి వుండడంతో అనుమానంతోనే గుమ్మంలో అడుగు పెట్టాను.

అమ్మ శవాన్ని పెట్టుకొని అంతా రోదిస్తూ నా రాక కోసం నిరీక్షిస్తున్నారు. ఒక్కసారి ఆదృశ్యాన్ని చూసి కట్టలు తెగి వచ్చిన దుఃఖముతో 'అమ్మా!' అంటూ ఆమె పాదములుపై పడి ఎంతో విలపించాను. ఎంత విలపించినా అమ్మ మరి తిరిగి రాదు కదా!

"అమ్మ మాట వినుము అన్ని వేళలయందు
జయము నీకు కలుగు శంక వలదు
అమ్మ మాట నమ్మి ఔన్నత్య మందితి
అనుభవమ్ముతోడ అందు దీని."

(మా అమ్మ రాజేశ్వరిగారి పాదపద్మములకు ఈ కథ అంకితం)